# ప్రార్థన

## తుది పలుకు

ప్రార్థనను గూర్చిన పరిశీలన దేవుని ధ్యానాన్ని గూర్చినది. దేవుడు దైవం, నరుడు దేవుడు కాడు; దేవుడే దైవం, నేను కాదు. గనుక, ప్రార్థనను గూర్చిన చింతన వినయాన్ని కలిగిస్తుంది. అది వెంటనే ఇచ్చే సమాధానాలకంటె ఎక్కువ ప్రశ్నలతోనే అంతమౌతుంది. అది దేవునితో అంతమౌతుంది. పరిష్కారాలతో కాదు.

క్రైస్తవులు దేవుని వెదకుతారు. మనం ఎరుగగోరతాము మరియు ఆయన చిత్తమందు ఉండగోరతాం. ఈ విధంగా ప్రార్థన దేవుని చిత్తంతో కూడినదైయుంది. తరచుగా, మనం ఆయన చిత్తాన్ని ఎంతగా వెదకుతామో, దానిని గూర్చి మనం అంత తక్కువగా తెలిసికొంటాం. దేవుడు కేవలం జ్ఞానం కాదు; ప్రార్థన బైబిల్ కాదు. అందువలన ప్రశ్నలు మిగిలే ఉంటాయి:

మనకొరకు–దేవునికి సంకల్పముందా? దేవుడు ఆ సంకల్పాన్ని దాచియుంచుతాడా లేక బయలుపరుస్తాడా? బాధాకరమైన లోతులకు వెళ్లి మనం దాన్ని ఎందుకు కనుగొనాలి? మత ధర్మశాస్త్రం నుండి ఆధ్యాత్మిక పరిస్థితిని మనం విడదీయవచ్చా. ధర్మశాస్త్రానికి వేరుగా దేవుని మనం సంధించగలమా? దేవుని చిత్తాన్ని కనుగొనడం లేఖనానుసారమైన ఉద్దేశమైయుందా? "దేవుని చిత్తం" అనేదానికి బైబిలు యిచ్చే నిర్వచనమేమి? దేవుని చిత్తాన్ని కనుగొనడంలో మనం తప్పుడు ఆలోచనను ఉపయోగిస్తామా? బైబిలుకు వేరుగా దేవుని మనస్సును మనం ఎరుగగలమా? ఏదో ఒకటి చెప్పడం ఎందుకు "నిష్ప్ర యోజనం?"

దేవునియందలి నమ్మికతో మనం ప్రార్థిస్తాం! హేబెలు దేవునియందు విశ్వాస ముంచాడు, అతడు చనిపోయాడు. హానోకు దేవునితో నడిచాడు, అతడు చనిపోలేదు. నోవహు దేవునికి లోబడ్డాడు, మరియు తక్కినవారందరు చనిపోయారు. మనం నమ్మేదాన్నిబట్టి మన జీవితాలు మారుతాయి. దేవుని చిత్తాన్ని కనుగొనడానికి మనకు లేఖనాలు తెలిసియుండాలి. మనం ఆయనవలె ఉండ ప్రయత్నించుచున్నప్పుడు, వాస్తవంగా, మనమాయన చిత్తాన్ని గ్రహించగలం. ప్రార్థన బాంధవ్యంతో కూడి ఉంటుంది. ప్రత్యేకమైన సూచనల మీద కాక – దేవుని చిత్తాన్ని కనుగొనడం ఆయనతో ఉన్న సంబంధం మీద ఆధారపడియుంటుంది. గనుక, ఆయన చిత్తం దాగదు లేక మోసంగా తప్పిపోదు – గూఢంగా, చిక్కు ప్రశ్నగా మిగిలిపోదు. దేవునికి తెలుసు; ఆయన తనను తెలుసుకోవాలని కోరుతాడు. సరళమైన, పసిబిడ్డవంటి విశ్వాసంతో కూడిన విధేయతతో దేవుడు మనలను తన చిత్తంలోనికి అనుమతిస్తాడు. మనలను

మనమే తెలిసికొనడం బాధాకరమై యుంటుంది. దేవుని ఎరగడం బాధాకరమైనా, ఎంతటి ఆధిక్యత! గనుక, మనం లోబడతాం; లోబరచుకొంటాం; సేవించుతాం. అప్పుడు పరమందున్న దేవుడు మనలను మన ఆలోచనకు మించి ఆశీర్వదిస్తాడు. నేను నా జీవితాన్ని జీవించాను. లేదు, అది నేను ప్రోగ్రాం చేసికొన్నట్టో, నేను యోచించినట్టో కాక, – చాల శ్రేష్ఠంగా మలుపు తిరిగింది! దేవుడు దేవుడే! దేవుడు మంచివాడు! దేవుడు లేకుండ ప్రజలు ఎలా జీవించగలరో?

"లేఖనాల్లో బాగా ఎరుకైనవి ఎక్కువ జాగ్రత్తగా చదవాలని" మనం నేర్చుకున్నామా? మనం ఎక్కడ ఆరంభించామో: ఆ లూకా 11కు వద్దాం. "మాకును ప్రార్థించ నేర్పు" మంటూ శిష్యులు మనందరి కొరకు మనవి చేశారు, "ఆదర్శమైన ప్రార్థన"తో ప్రభువు వారికి బదులిచ్చాడు. "మూఢ భక్తిగల స్నేహితునిచే" అపార్థం చేయబడిన, అశ్రద్ధ చూపబడిన–వాదించెడు విషయాన్ని ఆయన బోధించాడు.

క్రైస్తవులు బిడ్డలు. మధ్య రాత్రుల్లో కూడా తల్లిదండ్రులు ప్రేమతో తమ పిల్లల అవసరతలను తీర్చుతారు. పిల్లలు వీటి కొరకు తలుపులు బ్రద్దలు కొట్టనక్కరలేదు. ప్రార్థన "మూఢభక్తిగల స్నేహితునికి" కాదు. తమ తండ్రి ప్రేమను పిల్లలు పొందేదే ప్రార్థన. "కాబట్టి మీరు చెడ్డవారైయుండియు, మీ పిల్లలకు మంచి ఈవులనియ్య నెరిగియుండగా పరలోకమందున్న మీ తండ్రి తన్ను అడుగువారికి పరిశుద్ధాత్మను ఎంతో నిశ్చయముగా అనుగ్రహించును" (లూకా 11:12, 13).

"మొదట ప్రార్థించు."